## శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయానికి

# పోటెత్తిన భక్తులు



కార్తీక మాసం చివరి మంగళవారం కావడంతో పెరిగిన భక్తుల రద్దీ
శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు
అమ్మవారి ఆలయం వద్ద సత్యనారాయణ స్వామి వ్రతాలు మహిళలు దీపారాధన

వివరాలు 6లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 19, నవంబర్ 2025
www.prajajyothinews.com




## మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే

# ఆరోగ్యమే మహాభాగ్యం

- పొగతాగేవారిలోనే ఎక్కువగా సీఓపీడీ
- రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి "క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ సీఓపీడీ అనేది ఎక్కువకాలం పాటు పొగ తాగడం, లేదా పీల్చడం వల్ల ఊపిరితిత్తుల్లో వచ్చే తీవ్ర సమస్య. దీన్ని పూర్తిగా నయం చేయడం దాదాపు సాధ్యం కాదు. మధుమేహం, రక్తపోటు లాంటివి మన చేతుల్లో లేని, మనం నియంత్రించలేని వ్యాధులు. అదే సీఓపీడీ అయితే మనం సిగరెట్లు కాల్చకుండా ఉంటే చాలు.. మన దరి చేరదు. కాలుష్యం బారిన పడకుండా, పొగ తాగకుండా ఉంటే చాలావరకు పెద్దవయసులో ఈ వ్యాధి రాకుండా చూసుకోవచ్చు. అంటే మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంది. దురలవాట్లకు దూరంగా ఉంటే ఇలాంటి సమస్యలు మీ దరిచేరకుండా ఉంటాయి. అందువల్ల ఊపిరి ఆగిపోకుండా ఉండాలంటే సిగరెట్లు కాల్చడం ఆపాల్సిందే" అని రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు తెలిపారు. అంతర్జాతీయ సీఓపీడీ డే సందర్భంగా నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రిలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఓపీడీని వీలైనంత ముందుగా గుర్తిస్తే అప్పటివరకు ఊపిరితిత్తులకు అయిన నష్టాన్ని కొంతవరకైనా తగ్గించే అవకాశం ఉంటుంది. సాధారణంగా 60 ఏళ్ల తర్వాతే ఈ వ్యాధి లక్షణాలు బయటపడతాయి. అప్పుడు ఊపిరి

వివరాలు 6లో..

## మౌలిక వసతుల కల్పనకు

# కృషి చేస్తాం

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్ నవంబర్ 18(ప్రజా జ్యోతి) 125 - గాజులరామారం డివిజన్ "ఎయిరో నగర్" కాలనీలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా పార్కుల అభివృద్ధి, అంతర్గత రోడ్ల మరమ్మత్తు లతో పాటు మౌలిక వసతుల కల్పనపై విన్నవించారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరంలో మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తూ గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా

వివరాలు 5లో..

## బోయినపల్లి కంటోన్మెంట్ గ్రౌండ్‌లో

# గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల క్రీడలు ప్రారంభం



- తొమ్మిది జిల్లాల నుంచి వచ్చిన గురుకుల క్రీడాకారులతో క్రీడా పండుగలా మైదానం
- రంగురంగుల జెర్సీలతో క్రీడల్లో పాల్గొన్న అండర్-14, అండర్-17 బాలబాలికలు.
- క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలుపుతున్న కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్.

వివరాలు 7లో..

## ఉమ్రా బస్సు యాత్రలో మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



వివరాలు 4లో..

## హైవే పనులను పరిశీలించిన

# సీఎం ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు

- మొయినాబాద్ చేవెళ్ల బైపాస్ రోడ్డు పనులు పరిశీలన
- రోడ్డు విస్తరణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని మెగా కంపెనీ ప్రతినిధులకు ఆదేశం



వివరాలు 8లో..

# సిపిఐ చరిత్ర అంతా పోరాటాలమయం

**- సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ**
**- చేవెళ్లలో సిపిఐ బస్సు జాతకు బోనాలు బతుకమ్మలతో ఘన స్వాగతం**



**చేవెళ్ల నవంబర్ 18(ప్రజా జ్యోతి):** సీపీఐ వందేళ్ల చరిత్ర అంతా పేదలు, అణగారిన వర్గాల పక్షాన పోరాటాలేననీ సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ అన్నారు. సిపిఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్ర బాసరలో ప్రారంభమై మంగళవారం చేవెళ్ల పట్టణానికి వచ్చిన సందర్భంగా బస్సు బృందం నాయకులకు సిపిఐ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఆధ్వర్యంలో మహిళలు బతుకమ్మలు బోనాలతో ఘన స్వాగతం పలికారు. శంకర్పల్లి ప్రధాన చౌరస్తా నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ కూడలిలో జరిగిన సభలో పశ్య పద్మ మాట్లాడుతూ.. ఓట్లు, సీట్ల కోసం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది సీపీఐ మాత్రమేనన్నారు. నిజాం నిరంకుశత్వం పాలనకు వ్యతిరేకంగా జాగిర్దారులకు జమీందారులకు వ్యతిరేకంగా పేదల పక్షాన పోరాడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు. సిపిఐ పార్టీ చరిత్ర అంతా పోరాటాలమయమని తెలిపారు. కార్పొరేట్ బడా పెట్టుబడిదారుల నాయకత్వంలో పనిచేసే కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించడానికి దేశంలోని లౌకిక ప్రజాస్వామిక శక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. 100 సంవత్సరాల నిండిన ఎర్రజెండా అధికారం ఉన్న లేకపోయినా ప్రజల కోసం నిరంతరం ప్రజల మధ్య ఉండి పోరాడుతుందని అన్నారు. సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ఉత్సవాలలో భాగంగా డిసెంబర్ 26 న జరిగే భారీ బహిరంగ సభకు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కార్మికులు కర్షకులు రైతులు ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లాలో సిపిఐ పార్టీ నిరంతరం ప్రజల తరపున పోరాడుతుందని పేదలకు ఇళ్ల స్థలాలు కావాలని చేవెళ్ల పట్టణంతో పాటు అబ్దుల్లాపూర్ మెట్టు ప్రాంతంలో రెండు చోట్ల గుడిసెలు వేయించి పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించిన ఘనత సిపిఐ పార్టీది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, కే రామస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభులింగం, వడ్ల సత్యనారాయణ, మండల కార్యదర్శి సత్తిరెడ్డి, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు అంజయ్య, మహిళా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, శ్రీను సుధీర్ ఫలమాకుల శ్రీశైలం రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, ప్రజానాట్య మండల జిల్లా అధ్యక్షుడు సుధాకర్, బద్దం శివారెడ్డి రాజేందర్ గౌడ్ ఏఐటీయూసీ నాయకుడు శివ లలిత వెంకటమ్మ పెంటయ్య ప్రజాసంఘాల నాయకులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# 56వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో తెలంగాణ నృత్యం గుస్సాడి ప్రదర్శన



**శేరిలింగంపల్లి,నవంబర్ 18 (ప్రజాజ్యోతి):** నవంబర్ 20 నుంచి 28, 2025 వరకు గోవాలో జరగనున్న 56వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం (ఐఎఫ్ఎఫ్ఐ)లో తెలంగాణ గిరిజన నృత్యం గుస్సాడిని ప్రదర్శించనున్నారు. ప్రతిష్ఠాత్మక ఐఎఫ్ఎఫ్ఐలో దేశంలోని అత్యుత్తమ సినిమాలను ప్రదర్శించటమే కాక నూతన దృష్టికోణం, వైవిధ్యమైన కథనాలు,వినూత్నమైన కళలకు వేదికగా నిలుస్తుంది. ఈ చిత్రోత్సవం సాంస్కృతిక వైవిధ్యాన్ని వేడుకగా జరుపుకుంటుంది. చలన చిత్రోత్సవంలో సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సాంస్కృతిక ప్రచార కార్యక్రమాల్లో భాగంగా, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సంగీత, నాటక విభాగం) వివిధ గిరిజన,జానపద,శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఇవ్వనుంది. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ వేడుకలో ప్రదర్శనలు ఇచ్చేందుకు దేశవ్యాప్తంగా 10 సంప్రదాయ నృత్య బృందాలను ఎంపిక చేయటం, భారత సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ సందర్భంగా నవంబర్ 20వ తేదీన ప్రారంభ వేడుకలో తెలంగాణ గోండు గిరిజన కళాకారులు సంప్రదాయ గుస్సాడి నృత్యాన్ని ప్రదర్శిస్తారు. ఈ కళాకారులు గోవాలోని తాజ్ సిద్ధాడే హొటల్, కళా అకాడమీ, శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియం, ఐనాక్స్, ఇతర ప్రదేశాలతో పాటు ఐఎఫ్ఎఫ్ఐ వేదికపైన కూడా ప్రదర్శన ఇవ్వనున్నారు. గుస్సాడి బృందంలోని కళాకారులు కనక సుదర్శన్,సాయిరాజ్, జుంగ్కు సంజయ్ కుమార్, అత్రం దేవురావ్, సోయమ్ రమేశ్, యర్మ హనుమంతు,బోవన్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు డ్రగ్స్ కు బానిసలు కావద్దు

**-ప్రభుత్వడిగ్రీకళాశాలవైస్‌ప్రిన్సిపాల్‌రమేష్‌బాబు**
**- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ నియంత్రణపై అవగాహన సదస్సు**
**- డ్రగ్స్ కు నో ఆరోగ్యానికి అవును అని ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులు**







**చేవెళ్ల నవంబర్ 18(ప్రజా జ్యోతి):** విద్యార్థులు డ్రగ్స్ కు బానిసలు కావద్దని జీవితాలను నాశనం చేసుకోవద్దు అని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రమేష్ బాబు అన్నారు. మంగళవారం చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ రమేష్ బాబు మాట్లాడుతూ... డ్రగ్స్ యువత జీవితాన్ని శారీరకంగా మానసికంగా నాశనం చేస్తాయని చదువు కుటుంబం ఎలా నాశనం చేస్తాయో వివరించారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఆరోగ్యకరమైన జీవనశైలిని ఎంచుకోవాలని పిలుపునిచ్చారు. యువత సమాజ నిర్మాణంలో కీలకమైన శక్తి కాబట్టి భవిష్యత్తును రక్షించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు బోధన సిబ్బంది అందరూ కలిసి డ్రగ్స్ కు నో ఆరోగ్యానికి అవును అని ప్రతిజ్ఞ చేశారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి తమవంతు కృషి చేస్తామని విద్యార్థులు సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన కార్తీక మహోత్సవం-25



**హైదరాబాద్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి) :** కార్తీక మహోత్సవం-25 మూడు రోజుల పాటు నగరంలోని ఎంసి హెచ్ గ్రౌండ్స్ లో అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు హైబిజ్ వన్ ఫౌండర్, ఎండీ, నిర్వాహకులు డా. జె. సంధ్యరాణి ఒక ప్రకటనలో తెలిపారు. హోమాలు, వ్రతాలు, అభిషేకాలు, పారాయణాలు లాంటి సకల కార్యక్రమాలను ఒకేచోట జరిపించడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. నగర నలుమూలల నుంచి భక్త జనం పోటెత్తారని, ఇలాంటి కార్యక్రమం వల్ల జనాలకి సనాతన ధర్మ ప్రాముఖ్యత తెలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీ మహా చండీ హోమంలో మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠ్ వైస్ ఛైర్ పర్సన్ డాక్టర్ సీ హెచ్ ప్రీతి రెడ్డి పాల్గొన్నట్లు తెలిపారు. అలాగే అయ్యప్ప పడిపూజలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్ కేతినేని సరళ పాల్గొన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక ప్రముఖులు అడికె కార్తీక్ స్వామి, బ్రహ్మశ్రీ శ్రీనివాస శర్మ గురుస్వామి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## నేడు శివాలయంలో కార్తీక మాస మహోత్సవం.





**బోయిన్ పల్లి, నవంబర్ 18 (ప్రజా జ్యోతి):** మడ్ ఫోర్ట్ సిక్కు విలేజ్ లో శ్రీ శివాలయం ప్రాంగణంలో కార్తీక మాస సమారాధన వైభవంగా జరగనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. కార్తీక బహుళ చతుర్ధశి సందర్భంగా బుధవారం ఉదయం 7.00 గంటల నుండి 10.00 గంటల వరకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించబడతాయి. అనంతరం ఉదయం 10.00 గంటల నుండి రుద్ర హవనం వైదిక సంప్రదాయాలతో జరుగనుంది. మధ్యాహ్నం 1.00 గంటలకు భక్తులకు అన్నసంతర్పణ ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ పవిత్ర కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ%-%ప్రసాదాలను స్వీకరించి మహాదేవుని అనుగ్రహం పొందాలని ఆలయ కమిటీ తెలిపారు.

## సెంట్రల్ లైటింగ్ వీధి దీపాలను ప్రారంభించిన పిఎసి చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ పరిధిలోని జాగృతి కాలనీ లో రూ. 2 లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా ఏర్పాటు సెంట్రల్ లైటింగ్ విభాగీ వీధి దీపాలను కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని స్విచ్ ఆన్ చేసి ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. జాగృతి కాలనీ లో రూ. 2 లక్షల రూపాయల అంచనావ్యయం తో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ విభాగీ వీధి దీపాలను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, వీధి దీపాల ఏర్పాటు ద్వారా కాలనీ వాసులకు రోడ్డు పై వెళ్లే వాహనాలకు చీకటి సమయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా సాఫీగా ప్రయాణం సాగేలా విధి దీపాలు దోహదపడతాయి అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. జాగృతి కాలనీ లో కొత్త శోభ వచ్చినది అని ,విధి దీపాల వెలుగులు, ప్రకాశవంతమైన కాంతులు కాలనీ లో విరాజిల్లుతూ కొత్త శోభను సంతరించుకుంది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియజేశారు. అదేవిధంగా రాత్రి సమయంలో వాహన దారులకు,పాదచారులకు ఇబ్బందులు కలగకుండా తోడ్పడుతాయి అని,అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,కొండాపూర్ డివిజన్,శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశేక్తుల కృషి చేస్తానని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్ట్రీట్ లైట్ డిఈ కవిత, నాయకులు కాలనీ వాసులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామములో గాంధీ శిల్పబజార్ హస్తకళ ఉత్సవానికి సందర్శకుల స్పందన



**శేరిలింగంపల్లి,నవంబర్ 18 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ లో నిర్వహిస్తున్న గాంధీ శిల్ప బజార్ హస్తకళల ఉత్సవానికి సందర్శకుల నుండి మంచి స్పందన వస్తుంది. డెవలప్మెంట్ కమీషనర్ హ్యాండీక్రాఫ్ట్స్ మీనిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా,ఆంధ్ర ప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ వారి సంయుక్త నిర్వహణ లో వివిధ రాష్ట్రాలకి చెందిన 100 హస్తకళా ఉత్పత్తుల స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగాయి. ఈరోజు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా లక్ష్మి సౌజన్య శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గణేశా కౌతం, రామాయణ శబ్దం,మూషిక వాహన,చిదంబర స్తోత్రం, కొలువైతివారంగా సాయి,విఘ్న రాజాం భజే, శివాష్టకం, ముద్దుగారేయశోద,అదిగో అల్లదిగో,చక్కని తల్లికి,నెమలి నాట్యం,తిల్లాన అంశాలను దామిని,శ్రేష్ఠ, వైష్ణవి,తన్వి, అధ్య, అభిజ్ఞ, స్నిగ్ధ,హాన్విక, నిత్య, శ్రీనిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. నాట్య గురువులు వాణి రమణ,వరుణ్,రచయిత పై ఎం మూర్తి విచ్చేసి కళాకారులను అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలకు బీరువా సౌండ్ సిస్టం అందజేసిన కోమిరిశెట్టి సాయి బాబా

### - కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావుతో కలిసి పాఠశాల సిబ్బందికి అందజేశారు





**శేరిలింగంపల్లి,నవంబర్ 18 (ప్రజాజ్యోతి):**కూకట్ పల్లి నియోజకవర్గం శక్తి నగర్ (భారత్ నగర్) లోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో స్టాఫ్ రూమ్ లో ఉపాధ్యాయ సిబ్బందికి బీరువా, పాఠశాలకు సౌండ్ సిస్టం అవసరం ఉందని పాఠశాల సిబ్బంది కొమిరిశెట్టి సాయిబాబా ని అడగడం జరిగింది. వెంటనే సాయిబాబా స్పందించి కొమిరిశెట్టి ఫౌండేషన్ ద్వారా పాఠశాలకు డబల్ డోర్ బీరువా అహుజా సౌండ్ సిస్టం ను కూకట్ పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు తో కలిసి పాఠశాల సిబ్బందికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ ఠాకూర్ ప్రదీప్ సింగ్,ఎస్,లక్ష్మిరత్నాకరమణి,సీనియర్ నాయకులు రమేష్ గౌడ్ పాఠశాల సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## చెరువుల పరిరక్షణ తో హైడ్రా కు ధన్యవాదాలు తెలిపిన వి జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి,నవంబర్ 18 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్య ంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, హైడ్రా ఆధ్వర్యంలో చెరువుల పునరుద్ధరణ పరిరక్షణ చేస్తూసందర్భంగా ధన్య వాదాలు తెలుపుతూ సుమారు 7000 మంది విద్యార్థులు,స్థానిక ప్రజలతో తమ్మిడి కుంటా కలిసి మానవ హారం ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు శ్రీ ఆరెకపూడి గాంధీ,మీడియా చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి గారు,అధ్యాపకులు,విద్యార్థులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### - చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం
### - మున్సిపల్ కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్మూలన పై ప్రతిజ్ఞ



**చేవెళ్ల నవంబర్ 18(ప్రజా జ్యోతి):**మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం పిలుపునిచ్చారు. మంగళవారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశానుసారం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకటేశం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ 2025 సిబ్బంది మహిళా సంఘాల సభ్యులచే ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశం మాట్లాడుతూ... డ్రస్సు రహిత జీవనశైలిని అనుసరించడానికి కృషి చేయాలన్నారు. డ్రగ్స్ ను ఎవరు తీసుకోవద్దని ఒకవేళ డ్రగ్స్ అమ్మకం కొనుగోలు అక్రమ రవాణా చేస్తే అట్టి వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు ఇవ్వాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాఘవేందర్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తుల్జాభవాని ఆలయంలో లక్షవత్తుల దీపారాధన



**శేరిలింగంపల్లి,నవంబర్ 18 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని తారానగర్ తుల్జా భవాని ఆలయంలో కార్తీక మాసం బ%శ్రీశ్రీ% చతుర్దశి,మంగళవారం,మాసశివరాత్రి,స్వాతి నక్షత్రం విశేష సందర్భంగా తుల్జా భవాని దేవాలయములో లక్ష 1,00,000 వత్తులతో,ఆవు నెయ్యి,పుట్టమన్ను తో చేసిన ప్రమిద లో మంగళవారం సా౹6:30 ని%శ్రీశ్రీ%ల నుండి 6:40 ని%శ్రీశ్రీ%ల మధ్య కాలం( ప్రదోష సమయం ) దీపారాధన ఆలయ పూజారి ప్రణీత్ శర్మ ప్రారంభించారు. కార్తీక మాసం ప్రదోష సమయం దీపారాధన చేయడం వలన శారీరిక,మానసిక సంబంధిత వ్యాధులు ఏవైనా ఆ వత్తులు ఎలనైతే హుతం అయితయో అలా మన బాధలు కూడా హుతం అయ్యి మనిషిని దృఢత్వంగా మారుస్తుంది. ఇప్పటివరకు 2,20,000 పై చిలుకు వత్తులు రావడం జరిగింది. 12 కేజీల ఆవు నెయ్యి రావడం జరిగింది. 25 కేజీల పుట్టమన్ను తో ప్రమిద తయారు చేయడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం వేళ 5:00 కి లలితా సహస్ర నామ స్తోత్ర పారాయణం వివిధ స్తోత్ర పారాయణాలు భజనలు చేసి భక్తులు అందరము విశేష కార్యక్రమములో పాల్గొని సమయానికి దీపం వెలిగించి పార్వతి పరమేశ్వరుల అనుగ్రహం పొందుదాం అని ఆలయ కమిటీ సభ్యులు,పూజారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు,భక్తులు, అభిమానులు,ఆలయ కమిటీ సభ్యులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు రక్షణ కల్పించాలి

### - ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ ఎన్ రెడ్డి
### తీర్మాణించిన మేడ్చల్ జిల్లా కమిటీ




**కూకట్ పల్లి, నవంబర్ 18 (ప్రజా జ్యోతి) :** ప్రైవేటు పాఠశాలల నిర్వహకులపై బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు డిమాండ్ చేస్తున్న వారి నుంచి పాఠశాలల నిర్వవాహకులకు రక్షణ కల్పించాలని తెలంగాణ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని విఐపి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మేడ్చల్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలి కాలంలో వరంగల్ జిల్లాలో పిడిఎస్ యూ నాయకులు పాఠశాల యాజమాన్యంపై భౌతిక దాడులకు దిగడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా తరుచుగా జరుగుతూనే ఉన్నాయని ఆందేళన వ్యక్తం చేశారు. కులసంఘాలు, విద్యార్థి సంఘాలు, జేఏసీలు, రాజకీయ పార్టీల అనుబంద సంఘాలు అంటూ ఇలా నిత్యం ప్రతి పాఠశాల వద్ద డబ్బులు డిమాండ్ చేస్తూనే ఉన్నారని అన్నారు. ఇలాంటి వాటిపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులకు బడ్జెట్ పాఠశాలలు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నాయని గుర్తు చేశారు. సేవే పరమావధిగా నిర్వహిస్తున్న పాఠశాలలను రక్షణ కరువైందని వాపోయారు. ట్రస్మా రాష్ట్ర కోశాధికారి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబందనల మేరకు పాఠశాలల నిర్వహణ కోసం సంఘం తగిన సలహాలు సూచనలను అందిస్తుందని తెలిపారు. ఇఎస్ ఐ, పిఎఫ్, ప్రొఫెషనల్ టాక్స్ తదితర అంశాలపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా అంశాల పై రాష్ట్ర కమిటి ఇప్పటికే ఉన్నతాధికారులతో చర్చించామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, అధికార ప్రతినిధి రాంచందర్, సత్యారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి గిరిబాబు లతో పాటు జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

**ట్రస్మా మేడ్చల్ జిల్లా నూతన కమిటి**

తెలంగాణ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కె. శ్రీనివాస్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, కె. ఆంజనేయులు, కె. శ్రీనివాస్‌లు, ఎస్. సోమశేఖర్, ధనలక్ష్మి, ఎస్. అశోక్‌రెడ్డి, మథ్యూ జోసఫ్, తాజోద్దీన్, స్వరూప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బిర్రు ఆంజనేయులు, కార్యనిర్వహక కార్యదర్శులుగా సిహెచ్ నర్సింహులు, ఎస్. ఉపేందర్, సహాయ కార్యదర్శులుగా వీరన్న, జి. మన్‌మోహన్‌రావు, ఎం. సాయిగణేష్, జి. విజయ్ భాస్కర్‌రెడ్డి, టి. లిథియా, సి. శ్రీనివాస్ రెడ్డి, కెవిఎన్ రెడ్డి, ఈ. దశరథ్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులుగా సిహెచ్ మహేందర్‌రెడ్డి, ఎస్. చంద్రశేఖర్, ఆనంద్, మల్లిఖార్జున్ రెడ్డి, జితేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి, శ్రీనాథ్‌రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## బేగంపేట హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వద్ద ప్రమాదం.

### - తార్ వాహనాన్ని ఢీకొట్టి బోల్తా పడిన ట్రక్కు



**బోయిన్ పల్లి, నవంబర్ 18 (ప్రజా జ్యోతి):**బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సమీపంలో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక ట్రక్కు తార్ వాహనాన్ని ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ఘటనలో తార్ వాహనంలో ఉన్న ప్రయాణికులు పెద్ద ప్రమాదం నుండి తప్పించుకోవడం సంతృప్తిని కలిగించింది.

ప్రమాదం చోటుచేసుకున్న సమయం లో రోడ్డుపై భారీ ట్రాఫిక్ ఉండడంతో ట్రక్కు బోల్తా పడి రహదారిపై అడ్డంగా పడిపోయింది. దీంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ నెమ్మదిగా కదులుతూ డ్రైవర్స్‌కు ఇబ్బందులు ఏర్పడ్డాయి. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని క్రేన్ సాయంతో ట్రక్కును తొలగించారు

# తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర త్రోబాల్ సంబంధించిన కమిటీలు రద్దు

### టీపీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ సెవెన్ సైడ్ అధ్యక్షులు సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, నవంబర్ 18 (ప్రజా జ్యోతి) :** త్రోబాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్రంలో త్రోబాల్ అసోసియేషన్ సెవెన్ సైడ్ భవిష్యత్తు, పటిష్టత కొరకు త్వరలో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తాము అని తెలియజేస్తూ గతంలో ఉన్న త్రోబాల్ సంబంధించిన అన్ని కమిటీలను తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గా రద్దు చేయడం జరిగిందని తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ సెవెన్ సైడ్ అధ్యక్షులు సత్యం శ్రీరంగం అన్నారు. త్రోబాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా అధ్యక్షులు రామన్ కుమార్ సాహ్ని, జనరల్ సెక్రటరీ గౌతమ్ కుమార్ సింగ్ గార్ల సూచనలు, సహాయ సహకారాలతో తెలంగాణ క్రీడాకారుల పటిష్టత, భవిష్యత్తు కోసం రాష్ట్ర వ్యాప్తంగా త్రోబాల్ క్రీడాభివృద్ధికి తోడ్పడుతామన్నారు. ఏళ్ల తరబడి జనరల్ బాడీ మీటింగ్‌లు జరగకపోవడం, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించకపోవడం, కార్యదర్శి ఏకపక్షంగా సభ్యులను తొలగించడం, అంకితభావంతో పనిచేసే సభ్యులను పక్కన పెట్టే ప్రయత్నాలు, క్రీడాకారుల సంక్షేమంపై దృష్టి పెట్టకపోవడం, క్రీడపై సాంకేతిక అవగాహన లేకపోవడం, అలాగే త్రోబాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా (టి ఎస్ ఐ) నిబంధనలు పాటించకుండా అనుబంధ రుసుములు కూడా చెల్లించకపోవడం వంటి తీవ్రమైన అవకతవకలు జరుగుతున్నాయి అనే కారణాలతో కేంద్ర కమిటీ సూచనల మేరకు అన్ని కమిటీలను రద్దు చేయడం జరిగింది అని అన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్ లో త్రోబాల్ క్రీడాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారతో ముందుకు తీసుకుపోతామని టీపీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ సెవెన్ సైడ్ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం తెలిపారు.

# నశా ముక్త్ భారత్"కు బాలానగర్‌లో ఘన ప్రమాణం

### -మాదకద్రవ్యాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు తన వంతు కృషి చేయాలి

### -డ్రగ్స్ లేని సమాజ స్థాపనకు పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుంది



**బాలానగర్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి) :**నశా ముక్త్ భారత్ అభియాన్" 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కల్పించడం, వారి సృజనాత్మకతను ప్రోత్సహించడం, భవిష్యత్తును రక్షించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా బాలానగర్ నర్సాపూర్ క్రాస్ రోడ్స్ వద్ద బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఐపీఎస్, పర్యవేక్షణలో "నశా ముక్త్ భారత్ అభియాన్" ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ సురేష్ కుమార్ మాట్లాడుతూ నశా ముక్త్ భారత్ అభియాన్ ప్రమాణాన్ని చదివించి, మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. యువత, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, సమాజంలో అవగాహన పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలను రక్షించాల్సిన అవసరం ఉందని ఆయన ప్రత్యేకంగా వెల్లడించారు. అవగాహన, కఠిన చర్యలు, ప్రజల సక్రియ భాగస్వామ్యం ద్వారానే 'నశా ముక్త భారత్' నిర్మాణం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అనంతరం బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి ప్రసంగిస్తూ 2026 నాటికి తెలంగాణలో మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రచారాలు, శిక్షణ, పునరావాస చర్యలు, సమాజ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కీలక కార్యక్రమంలో బ్రైట్ కాన్సెప్ట్ హై స్కూల్, శ్రీ సాయి విద్యానికేతన్, బ్రైట్ స్కాలర్స్, సీఐటీడీ, నైపర్ విద్యార్థులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారందరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు, సమాజాన్ని 'డ్రగ్-ఫ్రీ తెలంగాణ' వైపు నడిపించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ అవలోకనం డ్రగ్స్ రహిత సమాజం కోసం సాగే పోరాటంలో ప్రజల భాగస్వామ్యాన్ని బలోపేతం చేసింది. ఈ కార్యక్రమంలో బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం, బాలానగర్ ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# పిజెటిఎయులో ఈ నెల 19న పిజి పిఎచ్డి రెండో విడత కౌన్సిలింగ్

**రాజేంద్రనగర్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను పిజి %డ% పిఎచ్డి కోర్సులలో ప్రవేశానికి రెండవ విడత కౌన్సిలింగ్ 19.11.2025 న మధ్యాహ్నం 03:00 గంటలకు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పిజెటిఎయు ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయం మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. ఆసక్తిగల అర్హులైన అభ్యర్థులు కౌన్సిలింగ్ కి హాజరుకావాలని పేర్కొంది. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని విశ్వవిద్యాలయం వెబ్ సైట్ www.pjtau.edu.in లో పొందవచ్చు.



## పుస్తక పఠనం ద్వారా మేధస్సు పెరుగుతుంది



**మేడ్చల్, నవంబర్ 18 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లలో సమయం వృధా చేసుకోకుండా నిద్రపోయే ముందు పుస్తక పఠనం చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని విజయ గోపాల్ అన్నారు. మంగళవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మేడ్చల్ లైబ్రరీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఉద్యోగి విజయ గోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుస్తక పఠనం చేయడం ద్వారా అధిక మేధస్సు లభిస్తుందని అన్నారు. విద్యార్థులు నిద్రించే ముందు 15 నిమిషాల పాటు పుస్తక పఠనం చేస్తే నిన్ను లాభాలు ఉన్నాయని సూచించారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత పడాల రఘురాములు, గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి సురేష్ బాబు, మేడ్చల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు లెక్చరర్ దర్శన్ రావు, లైబ్రోరియన్ నాగవేణి, పాఠకులు పాల్గొన్నారు.

## ఉమ్రా బస్సు యాత్రలో మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, నవంబర్ 18 (ప్రజా జ్యోతి) :** మక్కాలో జరిగిన ప్రమాదంలో ఉమ్రా యాత్రకు వెళ్లిన హైదరాబాదీలు చనిపోవడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బాధిత కుటుంబాలకు అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మక్కా ప్రమాదంలో మరణించిన అల్లాపూర్ డివిజన్ పద్మావతి నగర్‌కు చెందిన రహీమున్నీసా కుటుంబ సభ్యులను కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు గౌసుద్దీన్ తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో లింగాల ఐలయ్య, జావీదుద్దీన్, మొయిన్, మహమ్మద్ నూర్ ఖాన్, షైక్ ఇస్మాయిల్, చాంద్ సాబ్, నిజాం, కమల్, అబ్దుల్ హమీద్, సలీం, మల్లికార్జున్, జుబేర్, యోగి రాజు, పర్వీన్ సుల్తానా, నజ్మా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ నవంబర్ 18(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు, అభిమానులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు

## మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తాం: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ నవంబర్ 18(ప్రజా జ్యోతి)** 125 – గాజులరామారం డివిజన్ "ఎయిరో నగర్" కాలనీలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా పార్కుల అభివృద్ధి, అంతర్గత రోడ్ల మరమ్మత్తులతో పాటు మౌలిక వసతుల కల్పనపై విన్నవించారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ. రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరంలో మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తూ గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా "ఎయిరో నగర్" అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు హనుమంతరావు, మాజీ వార్డు సభ్యులు అంజన్ గౌడ్, అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అంజన్ గౌడ్, నాయకులు ఇమ్రాన్ బేగ్, చెట్ల వెంకటేష్, బోయిని మహేష్, ప్రసాద్, గౌస్, శ్రవణ్, మహిళా నాయకురాలు మామి, ఎయిరో నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి. రాజగోపాల్, కోశాధికారి కె. సాయి ప్రసాద్, డైరెక్టర్లు ఏసీఎస్ రావు, ఉమారాణి, కాలనీ వాసులు సుబ్బు యార్లగడ్డ, వివిధ శాఖల అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలలో అభివృద్ధి పనుల పరిశీలన ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఎల్బీనగర్ పరిధిలోని వివిధ కాలనీలలో ప్రజా ఆవాసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు ఎల్బీనగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ ఆగమయ్య కాలనీలో జరుగుతున్న డ్రైన్ పనులను స్థానిక నాయకులు మరియు అధికారులచే కలిసి సుధీర్ రెడ్డి పరిశీలించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ ఆగమయ్య కాలనీ కెఎల్ఎమ్ షాపింగ్ వెనుక నుండి చేపట్టే ట్రంక్ లైన్ పనులు మెయిన్ లైన్ కు లెవెల్స్ కుదరడం లేదని అధికారులు ఎమ్మెల్యే వివరించారు. పక్క వీధి నుంచి ట్రంక్ లైన్ నాల పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలని సుధీర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా ట్రంక్ లైన్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో అధికారులు కనకయ్య, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, బాలరాజు గౌడ్, రవి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నషా ముక్తి భారత్ -మాదక ద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ

**ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్**

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరం ప్రాంగణంలో మాదక ద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ**



**మహేశ్వరం, నవంబర్ 18,(ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రభుత్వ నషా ముక్తి భారత్ అభియాన్ పిలుపు మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరం లోని ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్ అధ్యక్షతన విద్యార్థులు అద్యాపకుల ఆధ్వర్యంలో మాదక ద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ చెయడము జరిగింది ఈ సందర్భంగా సంగి రమేశ్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ బారిన పడి వారి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. మన దేశంలో మాదకద్రవ్య నివారణచర్యలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల చేత డ్రగ్స్ నివారణ కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ డ్రగ్స్ గుర్తించినచో సంబంధిత అధికారులకు సమాచారం అందించి మన దేశంలో మాదకద్రవ్య సమస్య నివారణ కోసం మనమందరం కృషి చేయాలని సమాజంలో అందరూ ఇలాంటి సమస్యలకు విద్యార్థులు దూరంగా ఉండాలని మాదకద్రవ్య సమస్య విముక్తి కోసం అందరూ కృషి చేయాలని ఇది తమ వంతు కర్తవ్యం అని విద్యార్థులకు సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కో–ఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాసుద్దీన్ ఫారూఖి, అకాడమిక్ కొఆర్డినేటర్ శ్రీదేవి, డాక్టర్ ఉపేంద్ర, డాక్టర్ ఫర్హత్, డాక్టర్ గోపాల్, చిన్నోజి, నరేందరెడి పాల్గొన్నారు.

# ఐసియు లో చికిత్స పొందుతున్న మనిషాని పరామర్శించిన ఎర్రబెల్లి సతీష్ రావు



**కూకట్ పల్లి, నవంబర్ 18 (ప్రజా జ్యోతి):** భూదేవి హిల్స్ లో గత కొన్ని సంవత్సరాలుగా నివసిస్తున్న మనిషా అనే మహిళని అదే కాలనీకి చెందిన కొందరు వ్యక్తులు మీ ఇళ్ళు రోడ్డు మీదకి కట్టారు కావున మీరు ఇల్లు కట్టుకున్న ప్రదేశంలో నుంచి కొంత జరగాల్సి ఉంటుంది లేదంటే మేమే కూల్చేస్తాము అంటూ గత కొన్ని రోజులుగా రకరకాలుగా వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అయితే నిన్న అతనికి ఉన్న మంది మార్బలంతో వెళ్లి మనిషా అనే మహిళ వారి ఇంటికి వెళ్లి మీ ఇంటికి కొంత భాగం వరకు కూలగొట్టడం జరుగుతుంది అని చెప్పి వాళ్ళ ఇంటికి హద్దులు అని మార్కింగ్ ఇవ్వడంతో ఆ సమయంలో భయాందోళనకు గురైన ఆ మహిళ ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ఆల్ అవుట్ లిక్విడ్ తాగి ఆత్మహత్యకు పాల్పడింది. వెంటనే విషయం తెలుసుకున్న ఆమె భర్త హుటాహుటిన జగద్గిరిగుట్ట లోని పద్మజ హాస్పిటల్ కి తరలించారు. ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ శేర్లింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు మంగళవారం హాస్పిటల్ కి వెళ్లి మనీషాని, వారి కుటుంబ సభ్యులని పరామర్శించి ఎటువంటి భయాందోళనలకు గురి కావద్దు అంటూ ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు, చట్టం తనపనీ తను చేసుకుంటూ వెళుతుంది మీ ఇల్లు కూలగొట్టాల్సిన అవసరం ఎవరికీ లేదు మీకు తప్పకుండా మేము మా బి. ఆర్. ఎస్ పార్టీ తరపున అండగా ఉంటాము అని హామీ ఇచ్చి ఆమె చికిత్స కొరకు ఖర్చుల కొరకు ఎర్రబెల్లి సతీష్ రావు ఆర్థిక సహాయం చేశారు.

# యడ్లపాడులో పోలీసుల దుశ్చర్యలపై చర్యలు తీసుకోవాలి

**- పోలీసుల విచక్షణ రహిత దాడిలో 50 మంది వడ్డెరలకు గాయాలు**

**- జాతీయ వడ్డెర సంఘం పీట్ల శ్రీధర్ నేతృత్వంలో స్టేషన్ ముట్టడి**





**కుత్బుల్లాపూర్ నవంబర్ 18(ప్రజా జ్యోతి)**

హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిలకలూరి పేట నియోజకవర్గం యడ్లపాడు మండలంలో ఆదివారం చోటుచేసుకున్న ఉద్రిక్తత తీవ్ర ఆందోళనకు దారితీసింది. స్థానికంగా రెండు సామాజిక వర్గాల మధ్య నెలకొన్న గొడవ నేపథ్యంలో యడ్లపాడు పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన వడ్డెర ప్రజలు సుమారు 50 మందిపై పోలీసులు ఎలాంటి హెచ్చరిక లేకుండా విచక్షణ రహితంగా దాడికి దిగినట్లు ప్రత్యక్ష సాక్షులు ఆరోపిస్తున్నారు. లాఠీచార్జ్ రూపంలో జరిగిన ఈ దాడిలో పలువురు తీవ్రంగా గాయపడటమే కాకుండా, లాఠీలు విరిగేలా కొట్టడంతో స్పృహ తప్పి కొంతమంది నేలపై పడిపోయినా కూడా ఆపకుండా దాడి చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన సమాచారం హైదరాబాదులో ఉన్న జాతీయ అధ్యక్షులు వడ్డెర సంఘం పీట్ల శ్రీధర్ వరకు చేరగానే ఆయన అత్యవసరంగా స్పందించారు. వెంటనే సుమారు 100 మంది వడ్డెర నాయకులతో కలిసి అర్ధరాత్రి వేళ హుటాహుటిన యడ్లపాడు బయలుదేరి ఉదయం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. స్టేషన్ ఎదుట భారీ సంఖ్యలో జాతీయ, రాష్ట్ర నాయకులు గుమికూడడంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా పీట్ల శ్రీధర్, వల్లేపు శివకుమార్ లు మాట్లాడుతూ"పోలీసులు ప్రజల రక్షకులు కానీ, వడ్డెరలపై ఇలా దాడి చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. బాధ్యులైన కానిస్టేబుళ్లను వెంటనే సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి" అని హెచ్చరించారు. పీట్ల శ్రీధర్ తో పాటు వచ్చిన జాతీయ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లపు శివకుమార్, పీట్ల మల్లేష్, జాతీయ నాయకులు, రాష్ట్ర స్థాయి నాయకులు, స్థానిక వడ్డెర ప్రతినిధులు కలిసి యడ్లపాడు ఎస్సై రామకృష్ణకు అధికారికంగా ఫిర్యాదు అందజేశారు. మొత్తం సంఘటనపై నిష్పక్షపాత దర్యాప్తు చేసి, గాయపడిన వడ్డెరలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక ప్రజలు కూడా సంఘటన పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు లాఠీలు ఝుళిపించిన తీరు, అనవసరంగా దాడికి దిగిన తీరు సోషల్ మీడియాలో వీడియోల రూపంలో వైరల్ అవ్వడంతో ఈ ఘటనపై తీవ్రమైన చర్చ నెలకొంది. యడ్లపాడు పోలీసుల దౌర్జన్యంపై రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా, ఈ కేసు సుమోటోగా తీసుకుని, పోలీసులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేని యెడల దేశంలో నలుమూలల నుంచి వడ్డెర సమాజాన్ని ఏకం చేసి ఉద్యమం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు, వడ్డెర సంఘం సభ్యులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవత వనభోజనాల ఫ్లెక్సీల తొలగింపు

**- అర్ధరాత్రి జరిగిన ఘటనపై నిర్వాహకుల ఆవేదన**

**- పోలీసులకు, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు**

**- కుట్ర ఉన్నట్టు నిర్వాహకుల అనుమానం**




**కుత్బుల్లాపూర్ నవంబర్ 18(ప్రజా జ్యోతి)** ఈ నెల 21వ తేదీన జరగనున్న కార్తీక మాస మానవత వనభోజనాల ఏర్పాట్లలో భాగంగా గాజులరామారం చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీని సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తొలగించిన ఘటన కలకలం రేపింది. ఈ విషయాన్ని మానవత వనభోజనాల నిర్వాహకులు, టిడిపి సీనియర్ నాయకులు ముత్యపాగ లక్ష్మణ్, శివకుమార్ తీవ్ర ఆవేదనతో వెల్లడించారు. నిర్వాహకులు మాట్లాడుతూ, ఫ్లెక్సీని అనుమానాస్పదంగా తొలగించిన ఘటనపై స్థానిక పోలీస్ అధికారులకు, మున్సిపల్ అధికారులకు అధికారికంగా ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. వారు మరింతగా పేర్కొంటూ, "ఈ ప్రాంతంలో గతంలో పలు కుల సంఘాలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఎవరూ తొలగించలేదు. కానీ ప్రత్యేకంగా మేము ఏర్పాటు చేసిన ఫ్లెక్సీనే తొలగించడం వెనుక ఏదో కుట్ర దాగి ఉందని అనుమానం కలుగుతోంది" అని అన్నారు. ఈ ఘటనపై వెంటనే కేసు నమోదు చేసి, దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక ప్రజలు కూడా ఈ ఘటనపై ఆసక్తి వ్యక్తం చేస్తూ, రాబోయే వనభోజనాల ఏర్పాట్లు ఉత్తేజంగా కొనసాగుతున్న సమయంలో ఇలాంటి చర్యలు దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

- తత్వ ఆసుపత్రి వైద్యబృందం
- పేదల మెరుగైన వైద్య సేవలకే ఉచిత వైద్య శిబిరం
- ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**యాచారం, నవంబర్ 18 (ప్రజాజ్యోతి):** తత్వ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రణీత్ రావు, వైద్య బృందం ఆధ్వర్యంలో మాల్ లో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరానికి అనూహ్యమైన స్పందన లభించినట్లు ఎండి చెప్పారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి వైద్య పరీక్షల నిర్ధారణ మేరకు పరీక్షలు చేసుకున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు. అనారోగ్యంతో ఉంటూ బీపీ, షుగర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న దాదాపు 100 మంది పైగా ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నట్లు చెప్పారు. పేద ప్రజల అనారోగ్య రీత్యా మెరుగైన వైద్య సేవలు అందించాలన్న దృక్పథంతోనే ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని పలువురు అనారోగ్య బాధితులు చెప్పారు. వైద్య శిబిర సేవల్ని గ్రామీణ ప్రాంతంలో నివసించే వారంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎండి ప్రణీతరావు, వైద్యులు దినేష్, సుమలత, నిరాన్, వినోద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఆరోగ్యమే మహాభాగ్యం

- పొగతాగేవారిలోనే ఎక్కువగా సీఓపీడీ
- రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** "క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ సీఓపీడీ అనేది ఎక్కువకాలం పాటు పొగ తాగడం, లేదా పీల్చడం వల్ల ఊపిరితిత్తుల్లో వచ్చే తీవ్ర సమస్య. దీన్ని పూర్తిగా నయం చేయడం దాదాపు సాధ్యం కాదు. మధుమేహం, రక్తపోటు లాంటివి మన చేతుల్లో లేని, మనం నియంత్రించలేని వ్యాధులు. అదే సీఓపీడీ అయితే మనం సిగరెట్లు కాల్చకుండా ఉంటే చాలు.. మన దరి చేరదు. కాలుష్యం బారిన పడకుండా, పొగ తాగకుండా ఉంటే చాలావరకు పెద్దవయసులో ఈ వ్యాధి రాకుండా చూసుకోవచ్చు. అంటే మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంది. దురలవాట్లకు దూరంగా ఉంటే ఇలాంటి సమస్యలు మీ దరిచేరకుండా ఉంటాయి. అందువల్ల ఊపిరి ఆగిపోకుండా ఉండాలంటే సిగరెట్లు కాల్చడం ఆపాల్సిందే" అని రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు తెలిపారు. అంతర్జాతీయ సీఓపీడీ డే సందర్భంగా నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రిలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఓపీడీని వీలైనంత ముందుగా గుర్తిస్తే అప్పటివరకు ఊపిరితిత్తులకు అయిన నష్టాన్ని కొంతవరకైనా తగ్గించే అవకాశం ఉంటుంది. సాధారణంగా 60 ఏళ్ల తర్వాతే ఈ వ్యాధి లక్షణాలు బయటపడతాయి. అప్పుడు ఊపిరి అందడం కొంత తగ్గుతూ ఉంటుంది. ఎప్పుడో 20లలో చేసిన తప్పులకు 60లలో పడే శిక్ష ఇది. దీన్ని గుర్తించడానికి ఉన్న ఏకైక పరీక్ష పల్మనరీ ఫంక్షన్ టెస్ట్ పీఎఫ్టీ సాధారణంగా దీనికి రూ. 3వేల వరకు ఖర్చవుతుంది. అయితే, సీఓపీడీ డే సందర్భంగా కామినేని హాస్పిటల్స్ వారు ఈ నెల 22వ తేదీ వరకు రూ. 400కే ఈ పరీక్షను, పల్మనాలజిస్టు కన్సల్టెన్సీని అందిస్తున్నారు. పొగతాగే అలవాటు ఉన్నవారు, ఇప్పటికే ఇబ్బంది పడుతున్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకుని మీ ఆరోగ్యాన్ని సంరక్షించుకొండి. అని అన్నారుసీనియర్ కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రోజుకు 10 సిగరెట్ల చొప్పున 20 ఏళ్లు కాల్చినా, లేదా 20 సిగరెట్ల చొప్పున పదేళ్లు కాల్చినా సీఓపీడీ వచ్చే అవకాశం ఉంటుంది. ఇది సాధారణంగా 60 ఏళ్లు దాటిన తర్వాతే బయటపడే సమస్య. ఎప్పుడో సిగరెట్లు కాల్చి తర్వాత మానేశాం అనుకున్నా కూడా అప్పటికే ఈ నష్టం జరిగి ఉండొచ్చు. దాని లక్షణాలు మాత్రం 60 ఏళ్ల తర్వాత క్రమంగా మన రోగనిరోధక శక్తి తగ్గినప్పుడు బయటపడతాయి. సిగరెట్లు కాల్చడమే కాక పొయ్యి పొగ ఎక్కువగా పీలుస్తున్నా, తీవ్రమైన వాయుకాలుష్యానికి గురైనా కూడా ఈ ఇబ్బంది వచ్చే అవకాశం ఉంటుంది. అలాగని సిగరెట్లు కాల్చేవారందరికీ ఇది వస్తుందని చెప్పలేం. కేవలం 20 శాతం మందిలో మాత్రమే ఇది కనపడుతోంది. ఈ వ్యాధి ఉన్నవారు తప్పనిసరిగా న్యుమోనియా టీకా, ఇన్ఫ్లుయెంజా టీకాలు వేయించుకోవడం మంచిది. సీఓపీడీ వల్ల ఊపిరితిత్తుల్లోని శ్వాసనాళాలు బాగా సన్నబడిపోతాయి. అందువల్ల ఊపిరి అందడం కష్టమవుతుంది. ఆస్థమా ఉన్నవారికైతే దాన్ని పూర్తిగా నయం చేయగలం. కానీ సీఓపీడీని మాత్రం పూర్తిగా నయం చేయడం అసాధ్యం. పల్మనరీ ఫంక్షన్ టెస్ట్ అనే పరీక్ష ద్వారానే దీన్ని గుర్తించగలం. అందువల్ల పొగతాగే అలవాటు ఉన్నా, పొగ వచ్చే పొయ్యిలను ఎక్కువ కాలం ఉపయోగించినా, తరచుగా వాయుకాలుష్యానికి గురవుతున్నా ఈ పరీక్ష చేయించుకోవడం మంచిది. ఊపిరితిత్తులు మరింత పాడవ్వకముందే వాటిని కాపాడుకోవాలి అని అన్నారు



# గ్లోబల్ సమ్మిట్ తో మారనున్న మహేశ్వరం ముఖచిత్రం

- భవిష్యత్ మహా నగరంగా మారనున్న ఫ్యూచర్ సిటీ
- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

**మహేశ్వరం, నవంబర్ 18, (ప్రజా జ్యోతి)** గ్లోబల్ సమ్మిట్ తో మహేశ్వరం ముఖచిత్రం మారుతుందని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ప్రపంచంలో ఉన్న ప్రముఖ విద్య, ఆరోగ్య సహా ఇతర సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు డిసెంబర్ 8,9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నారని కేఎల్ఆర్ గుర్తు చేశారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు భారత్ ఫ్యూచర్ సిటీలో పరిపాలన భవన్ నిర్మాణం సహా గ్లోబల్ సమ్మిట్ కోసం ఎంపిక చేసే స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ భాగ్యనగరం ఫ్యూచర్ సిటీనే కాబోతుందని మరోమారు స్పష్టం చేశారు. అంతర్జాతీయ సంస్థలు, పెట్టుబడులను ఆకర్షించేందుకు గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారీ సదస్సు నిర్వాహణకు హైదరాబాద్ నగరంలో 4 ప్రాంతాలను ఎంపిక చేసినట్లు లక్ష్మారెడ్డి తెలిపారు. ఇప్పటికే స్కిల్ యూనివర్శిటీ, ఇతర భవనాల పనులు జరుగుతున్నాయి. పనులు జరుగుతున్న మ్యాప్ లను కేఎల్ఆర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ఎఫ్ ఎల్ ఓ యొక్క గ్రోత్ కోడ్ సెషన్‌లో ఫేస్ బుక్ ఇండియా మాజీ ఎండి కీర్తిగ రెడ్డి



**శేరిలింగంపల్లి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి):** ఎఫ్ ఐ సిసిఐ లేడీస్ ఆర్గనైజేషన్ మాదాపూర్‌లోని నాలెడ్జ్ సిటీలోని కోరమ్ ద్వారా గ్రోత్ కోడ్ అనే స్ఫూర్తిదాయకమైన సెషన్‌ను నిర్వహించింది, ఇందులో పేస్ బుక్ (మెటా) ఇండియా మాజీ మేనేజింగ్ డైరెక్టర్ ఎంఎస్. కీర్తిగ రెడ్డి పాల్గొన్నారు. ఆమె తన అద్భుతమైన ప్రయాణాన్ని పంచుకున్నారు. ఆమె ప్రారంభ జీవితం, విద్య, కెరీర్ మైలురాళ్ళు, నాయకత్వం, సాంకేతికతలో మహిళల పట్ల ఆమె దృష్టి. సెషన్‌ను ప్రారంభిస్తూ, ఎఫ్ ఎల్ ఓ చైర్‌పర్సన్ ఎంఎస్. ప్రతిభా కుండా మాట్లాడుతూ... ఈ కార్యక్రమం రెండు నిర్వచించే ప్రశ్నల చుట్టూ రూపొందించబడిందని అన్నారు. ఈ దశాబ్దం చివరి నాటికి ప్రపంచవ్యాప్తంగా 75% మంది శ్రామిక శక్తికి కొత్త డిజిటల్ నైపుణ్యాలు అవసరం అవుతాయని, టెక్నాలజీలో నాయకత్వ పాత్రల్లో మహిళలు 18% మాత్రమే ఉంటారని, ఈ సవాలు సామర్థ్యంలో కాదు, అవకాశం, అవగాహనలో ఉందని ఆమె అన్నారు. నాయకులు మార్పుకు అనుగుణంగా మారతారు. కానీ అది ప్రారంభం కావడానికి ముందే దార్శనికులు వస్తారు. కీర్తిగ రెడ్డి ఆ అరుదైన దూరదృష్టి శక్తి అని ఆమె అన్నారు. వ్యవస్థాపకురాలు, ఎఫ్ ఎల్ ఓ సభ్యురాలు మృణాళిని శాస్త్రి, ప్రతిభా కుందాతో సంభాషణలో, రెడ్డి తన తండ్రి బదిలీ చేయగల ఉద్యోగం ద్వారా మహారాష్ట్ర, తమిళనాడు అంతటా తన బాల్యం గురించి మాట్లాడారు. నేను తెలుగు మహిళనని నాకు తెలిసిన వారికి తెలియకపోవచ్చు. చిన్నతనంలోనే రాష్ట్రాలను దాటడం నాకు అనుకూలత, చురుకుదనాన్ని నేర్పింది అని ఆమె అన్నారు. భారతదేశంలో ఫేస్‌బుక్ ఇంకా చిన్న కంపెనీగా ఉన్నప్పుడే తాను ఆ క్షణంలో చేరాలని నిర్ణయించుకున్నానని ఆమె గుర్తు చేసుకున్నారు. ఇది భవిష్యత్తుకు హామీ ఇచ్చే భవిష్యత్ ఉత్పత్తి కాబట్టి నేను ఆ అవకాశాన్ని అందిపుచ్చుకున్నాను అని ఆమె అన్నారు. టెక్‌లోని వేలాది మంది మహిళలకు రోల్ మోడల్‌గా కనిపించినప్పటికీ, తన తల్లి తన గొప్ప ప్రభావాన్ని చూపిందని రెడ్డి చెప్పారు.

# శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయానికి పోటెత్తిన భక్తులు

- కార్తీక మాసం చివరి మంగళవారం కావడంతో పెరిగిన భక్తుల రద్దీ
- శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు
- అమ్మవారి ఆలయం వద్ద సత్యనారాయణ స్వామి వ్రతాలు మహిళలు దీపారాధన



**మహేశ్వరం, నవంబర్ 18, (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిప్ ల్ రావిరాల గ్రామంలో శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయానికి భక్తుల తాకిడి పెరిగింది. కార్తీక మాసం చివరి మంగళవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారి దర్శనానికి పోటీపడుతూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అ మ్మవారి దేవాలయం వద్ద భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతాలు మహిళలు దీపారాధన చేశారు. భక్తులకు కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఇక్కడికి ఒకసారి భక్తులు వచ్చారంటే ప్రతి మంగళవారం రావాలనిపించే విధంగా ఉంటుందని భక్తులు నమ్మకం అదేవిధంగా ప్రతి మంగళవారం లక్షల సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించు కుంటూ ఉంటారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రహదారి సరిగ్గా లేకపోవడంతో భక్తులు అమ్మవారి దర్శించుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు. శాశ్వతంగా వర్షాలు పడిన ఇబ్బంది పడకుండా రాదారి నిర్మించాలని భక్తులు కోరుతున్నారు. కానీ ఆచరణలో సాధ్యం కావడం లేదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లక్షల సంఖ్యలో అమ్మవారి దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు పాలకవర్గం సరైన సౌకర్యాలు కల్పించడం లేదని ఆరోపణలు భక్తులను వస్తున్నట్లు సమాచారం శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి ఎక్కడెక్కడ నుండో భక్తులు వచ్చి దర్శించుకుంటూ ఉంటారు. చాలా దూరం నుండి వచ్చిన భక్తులు ఇక్కడ సౌకర్యాలు లేకపోవడంతో ఒకంత అసహనం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందు లేకుండా అన్ని ఏర్పాట్లు మరింతగా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని భక్తులు కోరుతున్నారు. శ్రీ శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయానికి ప్రతివారం భక్తుల తాకిడి పెరుగుతున్న తరుణంలో స్థాయిలో భక్తులకు సౌకర్యాలు కల్పిస్తే బాగుంటుందని భక్తులు కోరుతున్నారు.

# పెద్ద అంబర్ పేట్ లో మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటును విరమించుకోవాలి

**నిర్మాణ ప్రదేశం వద్ద నిరసన తెలిపిన పెద్ద అంబర్ పేట్ ప్రజలు**

**నిర్మాణం ఆపకపోతే ఆందోళన తప్పదన్న నాయకులు దండెం రాజశేఖర్ రెడ్డి, చల్లూరి మురళీధర్ రెడ్డి**





**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 18 (ప్రజాజ్యోతి)** పెద్ద అంబర్ పేట్ చెరువు సమీపంలో మురుగునీటి శుద్ధి కేంద్రం(ఎస్ టి పి ప్లాంట్)నిర్మించేందుకు హైదరాబాద్ జలమండలి అధికారులు జెసిబి సాయంతో భూమిని చదును చేస్తుండగా పెద్ద అంబర్ పేట్ ప్రజలు అడ్డుకొని తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. వీరికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండెం రాజశేఖర్ రెడ్డి అక్కడకు చేరుకొని జలమండలి డి ఈ వినోద్ ను నిలదీశారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించకుండా పది కాలనీలకు నష్టం వాటిల్లే విధంగా ఎస్ టి పి ప్లాంట్ ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు. నిర్మాణ పనులు నిలిపివేయకపోతే అన్ని పార్టీలతో కలిసి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ విషయం ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసి సమస్యను వివరిస్తామన్నారు. తమకు కొంత సమయం కావాలని, కాదని నిర్మాణ పనులు చేపడితే అడ్డుకుంటామన్నారు. ఈ ప్లాంటు నిర్మాణం వల్ల పరిసర కాలనీలా ప్రజలకు నష్టం వాటిల్లుతుందన్నారు. నిర్మాణం పూర్తయితే చెరువు విధ్వంసం కావడంతో పాటు నీటి వనరు పర్యావరణ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటుందన్నారు. ప్లాంట్ నుండి వచ్చే దుర్వాసన, విషపూరిత వాయువులతో మనం పీల్చుకునే స్వచ్ఛమైన గాలి కలుషితమై చిన్నారులు వృద్ధుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఈ ప్రాంతమంతా వాయు కాలుష్యంతో నిండి ప్రజల ఆరోగ్యానికి గొడ్డలిపెట్టుగా మారుతుందన్నారు. కాదని నిర్మాణం పనులు మొదలు పెడితే చిన్నపిల్లలు అడ్డుపడి ఆపేస్తారని, వాళ్లను కాదని వారి పైనుండి జెసిబిలను తీసుకువెళ్లి నిర్మాణం పనులు చేపడుతారా అంటూ ప్రశ్నించారు. మీరు ఎంతసేపు ఇక్కడ ఉన్న పనులను అడ్డుకుంటామంటూ డి ఈ వినోద్ ను హెచ్చరించారు. పెద్ద అంబర్ పెట్ నుండి కొద్ది దూరంలో ప్రభుత్వ భూమి ఉందని ఇక్కడి నుండి పైప్ లైన్ ద్వారా నీటిని తరలించి అక్కడ ఏర్పాటు చేసుకుంటే తమకేమీ అభ్యంతరం లేదన్నారు. అనంతరం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ చల్లూరి మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ చేతులు జోడించి అడుగుతున్నాను నిర్మాణ పనులు ఆపివేయాలని లేకుంటే ప్రజలందరం కలసి అడ్డుకుంటామన్నారు. ప్రజా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ఇలాంటి నిర్మాణ పనులను సహించబోమన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా జనవాసాల మధ్య నిర్మాణం ఎలా చేపడుతారు అంటూ ప్రశ్నించారు. ఇక్కడ నిర్మాణ పనులు జరగవని కాంట్రాక్టర్లు ఇక్కడ నుండి తక్షణమే వెళ్ళిపోవాలని హెచ్చరించారు. దీంతో కాంట్రాక్టర్లు వెనుతిరిగి వెళ్లిపోయారు. అంబర్పేట్ ప్రజలు భారీగా చేరుకోవడంతో చేసేది లేక జలమండలి అధికారులు వెనుదిరిగి వెళ్ళిపోయారు.

# బోయినపల్లి కంటోన్మెంట్ గ్రౌండ్ లో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల క్రీడలు ప్రారంభం

**-తొమ్మిది జిల్లాల నుంచి వచ్చిన గురుకుల క్రీడాకారులతో క్రీడా పండుగలా మైదానం**

**- రంగురంగుల జెర్సీలతో క్రీడల్లో పాల్గొన్న అండర్-14, అండర్-17 బాల బాలికలు.**

**- క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలుపుతున్న కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఛైర్మన్ జంపన ప్రతాప్.**







**బోయినపల్లి, నవంబర్ 18 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, వసతి గృహాల అండర్-14, అండర్-17 బాల, బాలికల జోనల్ స్థాయి క్రీడా పోటీలు, రాష్ట్ర స్థాయి జట్ల ఎంపిక పోటీలు మంగళవారం సికింద్రాబాద్ బోయినపల్లి కంటోన్మెంట్ ప్లేగ్రౌండ్ లో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. గిరిజన సంక్షేమ శాఖ క్రీడల అధికారి జ్యోతి పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించబడింది. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హైదరాబాద్ జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ చందనా సర్పే, అతిథులుగా గిరిజన అభివృద్ధి అధికారి ఆర్. కోటాజి, కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఛైర్మన్ జంపన ప్రతాప్ హాజరయ్యారు. వీరు క్రీడా జ్యోతిని వెలిగించి, క్రీడా పతాకావిష్కరణ చేపట్టి జోనల్ పోటీలను ప్రారంభించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మెదక్, నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, సిద్ధిపేట, వికారాబాద్ జిల్లాల నుంచి వచ్చిన గురుకుల విద్యార్థులు రంగురంగుల జెర్సీలు ధరించి వివిధ క్రీడల్లో పాల్గొనడంతో క్రీడా పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ చందనా సర్పే మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తి ఉన్నవారే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లా బాపూజీనగర్ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల వరుసగా మూడోసారి జోనల్ క్రీడలకు అతిథ్యమిస్తున్నందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, పీడీలు, పి ఈ టిలు, కోచ్ లను ఆమె అభినందించారు. ప్రపంచ స్థాయిలో పోటీపడేలా విద్యార్థులను తీర్చిదిద్దాలనే అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. ఉపాధ్యాయులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలని సూచించారు. గ్రామీణ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ వంటి క్రీడలు ఎంతో ముఖ్యమని తెలిపారు. జోనల్ స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులు ఏటూరునాగారంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు హాజరుకానున్నట్లు ఆమె వెల్లడించారు. క్రీడాకారుల కోసం చేసిన ఏర్పాట్లపై వివిధ జిల్లా క్రీడాకారులు, పి ఈ టిలు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బానోతు లాలూ నాయక్, ఎం. అముక్తమాల్యద, టి డబ్ల్యూ వాటర్ స్పోర్ట్స్ అకాడమీ ప్రతినిధులు, హెచ్ డబ్ల్యూ. ఓ. నీలిమ, పి ఈ టి లు, కోచ్ లు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# హ్యారీ పోర్టర్ ఎక్స్ మినిసో పాప్ అప్ స్టోర్ ఆవిష్కరణ

**- నెల రోజుల పాటు అందుబాటులో..**

**సోమాజిగూడ, నవంబర్ 18(ప్రజాజ్యోతి) :** మినిసోతో కలిసి నగరానికి మంత్రాల మైమరపుని అందిస్తూ హ్యారి పోర్టర్ ఎక్స్ మినిసో పాప్ అప్ స్టోర్ ను ఆవిష్కరించింది. అక్టోబర్ 31 నుంచి నవంబర్ 30 వరకు కొనసాగుతున్న ఈ ప్రత్యేక పాప్ అప్ స్టోర్ ప్రస్తుతం హ్యారీ పోటర్ అభిమానులు, కుటుంబ సభ్యులకు ఆకర్షణీయ స్థలంగా మారిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్ మినిసో ఇండియా ....హ్యారీ పోర్టర్ చిత్రాల ఆధారంగా స్కిన్ కేర్ ,కాస్మెటిక్స్, హోం ఫర్నిషింగ్ ,డిజిటల్ యాక్ససరీస్ , స్టేషనరీ,బ్యాగులు అందించేందుకు ముందుకు వచ్చింది. హైదరాబాద్ ఇనార్బిట్ మాల్ పాప్ అప్ స్పేస్ లో ఏర్పాటు చేసిన హ్యారీపోర్టర్ మినిసో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచిందన్నారు.
మాయా ప్రపంచానికి సంబంధించిన వివిధ రకాల వస్తువులను ఇక్కడ అందుబాటులో ఉంచారు . దేశంలో మొదటి సారిగా ఇలాంటి తరహా పాప్ అప్ స్టోర్ ను ఏర్పాటు చేశామని నిర్వహకులు తెలిపారు . ఈ ఎగ్జిబిషన్ నెల రోజుల పాటు కొనసాగుంతుందన్నారు . హ్యారీపోర్టర్ ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు యువత , చిన్నారులు ఆసక్తి కనబరుస్తున్నారని తెలిపారు .మినిసో, ప్రపంచవ్యాప్తంగా అభిమానులను కలిగిన హ్యారీపోర్టర్ సిరీస్‌కు అంకితంగా ప్రత్యేక థీమ్‌తో రూపొందించిన ఈ కాన్సెప్ట్ స్టోర్‌ను తెచ్చింది. మాంత్రిక వాతావరణాన్ని ప్రతిబింబించే డెకార్‌తో పాటు విభిన్న ఉత్పత్తుల శ్రేణి సందర్శకులను ఆకట్టుకుంటుందన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి**

**మహేశ్వరం ట్రాఫిక్ ఎస్ ఐ పాండు**



**మహేశ్వరం, నవంబర్ 18,(ప్రజా జ్యోతి)** ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు అని మహేశ్వరం ట్రాఫిక్ ఎస్ ఐ పాండు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలో శ్రీశైలం హైవేపై ట్రాఫిక్ నియంత్రణలను పద్ధతిగా పాటించని వారిపై ట్రాఫిక్ పోలీసు సబ్ -ఇన్స్పెక్టర్ పాండు చర్యలు తీసుకున్నారు. వారికి జరిమానాలు విధించి కేసులు నమోదు చేయడం జరిగింది. ట్రాఫిక్ నియమాలను పాటించే వారికీ, ఇతరులతో ఇబ్బంది కాకుండా సామరస్యంగా ప్రయాణించేవారికీ మంచి సంకేతం ఈ సందర్భంగా ఎస్ ఐ పాండు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను పాటించి సురక్షిత ప్రయాణం చేయాలి అని అన్నారు. ట్రాఫిక్ రూల్స్‌ను గౌరవించడంలో సహకరించాలని కోరుకున్నారు. ఈ చర్యల ద్వారా భద్రత పెరుగుతుంది, ప్రమాదాలు తగ్గుతాయి, అందరికీ ఉపయోగం ఉంటుంది. మోటార్ సైకిల్ నడిపే వారు తప్పకుండా హెల్మెట్ ధరించాలి కార్ నడిపే వారు సీట్ బెల్ట్ ధరించాలి డ్రంక్ అండ్ డ్రైవ్ కి దూరంగా ఉండాలని సూచించారు. నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పివి ఎంక్లేవ్ లో నూతన యు జి డి లైన్ శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్.

**- ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు ముద్దం.**



**బోయిన్‌పల్లి, నవంబర్ 18 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్‌లోని పివి ఎంక్లేవ్ రోడ్ నెం. 6లో 21 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న నూతన యు జి డి లైన్ పనులకు మంగళవారం శంకుస్థాపన జరిగింది. డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ ప్రజలు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న డ్రైనేజ్ సమస్యలు పరిష్కారం పొందేందుకు ఈ కొత్త యు జి డి లైన్ ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందన్నారు. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న మౌలిక వసతుల పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ మేనేజర్ యాదగిరి, కాలనీవాసులు జె. ఎస్. వి. ప్రసాద్, జగదీష్, కృష్ణ, నిగేల్ రాజు, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 18 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధిలోని కుంట్లూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్లో మంగళవారం భేటీ బచావో బేటి పడావో అనే కార్యక్రమాన్ని విద్యార్థినీల కనీస అవగాహన కోసం నిర్వహించడం జరిగింది. చట్ట ప్రకారం ఆడపిల్లకు 18 సంవత్సరాలు వయస్సు నిండే వరకు,మగ పిల్లలకు 21 సంవత్సరాలు వయస్సు నుండే వరకు వివాహం చేయకూడదన్నారు. చట్ట విరుద్ధంగా మైనర్లకు వివాహం చేస్తే 2 సంవత్సరాల జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడుతుందన్నారు. అందుకే ఆడపిల్లను రక్షిద్దాం చదివిద్దాం అనే నినాదంతో ముందుకు వెళ్లాలన్నారు. ఈ సందర్భంగా ఆడపిల్లలకు బాల్యవివాహాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఏ. వనజ,అంగన్వాడీ టీచర్స్,పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ సురేఖ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హైవే పనులను పరిశీలించిన సీఎం ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు

**- మొయినాబాద్ చేవెళ్ల బైపాస్ రోడ్డు పనులు పరిశీలన**

**- రోడ్డు విస్తరణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని మెగా కంపెనీ ప్రతినిధులకు ఆదేశం**





**చేవెళ్ల నవంబర్ 18(ప్రజా జ్యోతి):** అప్ప జంక్షన్ నుండి మన్నెగూడ వరకు నేషనల్ హైవే పనులను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు ఐఏఎస్ మంగళవారం పరిశీలించారు. బీజాపూర్ హైవే విస్తరణ పనుల పరిశీలనకు విచ్చేసిన సీఎం ముఖ్య కార్యదర్శి కి చేవెళ్ల ఆర్డిఓ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారుల బృందం క్షేత్రస్థాయి పనులను పరిశీలించామని తెలిపారు. హైవే పనులను వేగవంతం చేయాలని మెగా కంపెనీ ప్రతినిధులకు ఆదేశాలు జారీ చేశారు. బీజాపూర్ హైవే రహదారిలో ప్రమాదకరంగా ఉన్న మలుపుల వద్ద విస్తరణ పనులను వేగవంతం చేయాలన్నారు. అలాగే మొయినాబాద్ చేవెళ్ల బైపాస్ రోడ్డు పనులను కూడా పరిశీలించారు. హైవేపై నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే ప్రాంతీయ అధికారి శివశంకర్, మాజీ ఐఏఎస్ అధికారి సుందర్ అబ్నర్, మొయినాబాద్ తహసిల్దార్ గౌతమ్ కుమార్, చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య, మిషన్ భగీరథ ఎస్ ఈ చలమా రెడ్డి మెగా కంపెనీ ప్రతినిధి సురేష్, నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్, ఆర్డీవో కార్యాలయ ఏవో రాజశేఖర్, డిప్యూటీ తాసిల్దార్ రాజశేఖర్, స్థానిక గిర్ధవలు రాజేష్, డిప్యూటీ సర్వేయార్ రత్నాకర్ మండల సర్వేయర్ జలజ, తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల పాదయాత్ర

**- మా హక్కులు సాధించేంతవరకు మా పోరాటం ఆగదు**

**- డాక్టర్ విశారదన్ మహరాజ్**

**- ఉప్పునంతల బాలకృష్ణ వ్యవస్థాపక అధ్యక్షులు**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**నాయి బ్రాహ్మణులు చేపట్టినటువంటి ఈ పాద యాత్ర మా సంపూర్ణ మద్దతు ఉంటుందని డాక్టర్ విశారదన్ మహరాజ్ తెలియజేశారు మా హక్కులు సాధించేంతవరకు మేమెప్పుడూ ముందుంటామని నాయి బ్రాహ్మణులకు అండగా నేనుంటానని అన్యాయం చేసే ఊరుకోబోనని వారికి అన్ని విధాల ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని వయసు మీద పడిన వారికి పెన్షన్ ఇవ్వాలని వారు చేసే వృత్తిలో వడ్డీ లేని రుణం సౌకర్యం కల్పించాలని చట్టసభలలో వారికి స్థానం కల్పించాలని ఈ సందర్భంగా అన్నారు అనంతరం నాయి బ్రాహ్మణ జన జాగృతి ఆధ్వర్యంలో నేడు ఎల్బీనగర్ నుండి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్ళనున్నామని నాయి బ్రాహ్మణ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పు నంతల బాలకృష్ణ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు తరతరాలుగా తమ సాంప్రదాయాల కులవృత్తులైన చోర మంగళ వాయిద్య గ్రామీణ వైద్యం ద్వారా సమాజానికి ఎంతో సేవలు అందిస్తున్నామని అన్నారు నాయి బ్రాహ్మణుల కులవృత్తులు కృషి సంప్రదాయ ప్రాచీన సేవలు నాయి బ్రాహ్మణుల కులవృత్తులు ఈ లోక కళ్యాణానికి వారధిగా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు రథసారథిగా ఉన్నాయని అన్నారు మనిషి యొక్క పుట్టుక మొదలు మరణం మరణం అనంతరం పలు రకాల సేవలు చేసే నాయి బ్రాహ్మణులు ప్రతి దేవాలయంలోనూ దేవుడి నిద్ర మేలుకొలుపు నుంచి మంగళహారతి ఇచ్చి జోలపాడి నిద్రపుచ్చేంత వరకు నాయి బ్రాహ్మణులు సకల సేవలు చేస్తున్నామని అన్నారు మా డిమాండ్స్ క్షవర సంప్రదాయం ద్వారా సమాజానికి సేవలు అందిస్తున్న నాయి బ్రాహ్మణులకు క్షవర వృత్తిలోనూ కార్పొరేటర్ శక్తులు ఇతర కులాలు ఇతర మతాలు వారు ప్రవేశించాయి నాయి బ్రాహ్మణుల బతుకుతెరువు ను దెబ్బతీస్తున్నారు అందుకు ప్రభుత్వం ఒక ప్రత్యేక జీవోను విడుదల చేయాలని అన్నారు క్షవర శాలలు ఏర్పాటుకు 5 నుంచి 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని అన్నారు వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలని అన్నారు 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఉప వర్గీకరణ చేసి అత్యంత వెనుకబడిన నాయి బ్రాహ్మలకు సామాజిక న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాగిళ్ల ప్రవీణ్ ప్రభాకర్ రాఘవేంద్ర ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# శబరిమలై చేరుకున్న స్వాముల మహాపాదయాత్ర

**- 30 మందితో ప్రారంభమైన స్వాముల మహా పాదయాత్ర**

**- 38 రోజులు కొనసాగిన అయ్యప్ప స్వాముల పాదయాత్ర**





**చేవెళ్ల నవంబర్ 18(ప్రజా జ్యోతి):** శ్రీ ధర్మశాస్త్ర శబరిమల అయ్యప్ప స్వామి మహాపాదయాత్ర 38 రోజులుగా కొనసాగి మంగళవారం అయ్యప్ప స్వామి సన్నిధి శబరిమలై కు చేరుకున్నారు. అయ్యప్ప స్వాముల మహాపాదయాత్ర శ్రీనివాసులు గురుస్వామి ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పలుగుట్ట ఆంజనేయస్వామి ఆలయం నుండి ప్రారంభమై దిగ్విజయంగా శబరిమలై సన్నిధికి చేరుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు గురుస్వామి మాట్లాడుతూ... అయ్యప్ప స్వామి ఆశీస్సులతో తలపెట్టిన మహాపాదయాత్ర విజయవంతంగా నిర్వహించమని అన్నారు. పలుగుట్ట గ్రామ ప్రజల ఆశీస్సులతో మా గురువు దేవుళ్ళ దీవెనలతో శ్రీ ధర్మశాస్త్ర హరిహర పుత్ర అయ్యప్ప స్వామి కృప కటక్షములతో పాదయాత్రలో పాల్గొన్న స్వాముల సహకారంతో వివిధ గ్రామాల నుండి వివిధ రంగాల నుండి ఆర్థికంగా సాయం అందించి నా దాతల సహకారంతో ఈ మహా పాదయాత్ర ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా పూర్తి చేశామన్నారు. మహా పాదయాత్రకు సహకరించిన ప్రతి ఒక్కరికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని వేడుకున్నారు. అయ్యప్ప స్వాములకు చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్ వారి కుమారులు విజయ్ కుమార్ గౌడ్ దయాకర్ గౌడ్ ధనుంజయ్ గౌడ్ పాదయాత్ర విజయవంతం చేసిన స్వాములకు మంగళవారం పవిత్ర పంబానది సమీపాన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయించారు. అన్నదాన ప్రభువు వారి కుటుంబానికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని స్వాములు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఊరెళ్ళ రాంప్రసాద్ స్వామి, కందవాడ వెంకటేష్ గురు స్వామి, నస్కల్ వెంకటేష్ గురు స్వామి, పలుగుట్ట మహేందర్ గౌడ్ గురు స్వామి, కృష్ణ స్వామి, వెంకటయ్య స్వామి, మురళి గౌడ్ స్వామి, మల్లేష్ గురు స్వామి, గుర్రంపల్లి శ్రీకాంత్ స్వామి, పామేన విష్ణు స్వామి, శ్రీకాంత్ స్వామి, శ్రీనివాస్ స్వామి చంద్రకాంత్ స్వామి చేవెళ్ల లక్ష్మణ్ సేట్ స్వామి గురు రాజ్ గౌడ్ స్వామి ఇబ్రహీంపల్లి విజయ్ స్వామి ఉమ్మంతాల మహేష్ స్వామి దోస్వాడ సాయినాథ స్వామి, వరప్రసాద్ స్వామి, సుశాంత్ స్వామి, షాద్ నగర్ శివ స్వామి, నస్కల్ శ్రీశైలం స్వామి, శివ స్వామి, శివ స్వామి, పెద్ద మంగళారం శ్రీనివాస్ గౌడ్ స్వామి, రమేష్ స్వామి తలారం సుమన్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీల్లో అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయండి

**-టీఎస్ టీసీఈఏ రాష్ట్ర అధ్యక్షుడు అయినేని సంతోష్ కుమార్**



**హైదరాబాద్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 12 ప్రభుత్వ యూనివర్సిటీ లలో ఖాళీగా ఉన్న 2817 అధ్యాపకుల(బోధన, బోధనేతర ) పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ చైర్మన్ కి, ఛాన్సలర్(గవర్నర్) కి తెలంగాణ స్కూల్స్, టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయిస్ అసోసియేషన్(టీఎస్ టీసీఈఏ) రాష్ట్ర అధ్యక్షుడు అయినేని సంతోష్ కుమార్ వినతి పత్రం పంపించినట్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఖాళీల భర్తీ ఇప్పుడు అప్పుడు అంటూ కాలం వెళ్లదీస్తూ వస్తున్నారని న్నారు. కానీ అధ్యాపకుల పోస్టుల భర్తీ మాత్రం కావడం లేదని అన్నారు. దీంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువే కళాశాలలో అధ్యాపకుల కొరతతో ప్రభుత్వ విద్యకు దూరం అవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ యూనివర్సిటీలల కాలేజీలలో ఈ సంవత్సరం చాలా తక్కువ మంది విద్యార్థులు జాయిన్ అవుతున్నారని, ఇందుకు కారణం అధ్యాపకులు లేకపోవడం అన్నారు. సరైన వసతులు లేకపోవడంతో వారు ముందుకు రావడం లేదన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆయా యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేసారు.

